నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
25 శనివారం, మే 2024 పేజీలు: 08

# ఏపీపీఎస్సీ పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలి

## డిఆర్వో గంగాధర గౌడ్



కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్: డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఉద్యోగాల కోసం శనివారం జిల్లాలోని 7 పరీక్షా కేంద్రాల్లో నిర్వహిస్తున్న స్క్రీనింగ్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని. జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర గౌడ్ సం బంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో.. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో నిర్వహించే డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ స్క్రీనింగ్ పరీక్షల నిర్వహణపై.. ఏపీపీఎస్సీ పరీక్షల జిల్లా ప్రత్యేక అధికారులైన పర్యవేక్షకులు పివి నవజ్యోతి (సెక్షన్ ఆఫీసర్), ఎ.నాగలక్ష్మి (అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్) లతో కలిసి డిఆర్వో గంగాధర గౌడ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ భర్తీ కోసం. స్క్రీనింగ్ పరీక్షా ఈ నెల 25వ తేదిన ఉదయం 09.00 గంటల నుంచి 11.30 గంట వరకు నిర్వహించనున్న పరీక్షను పటిష్టంగా, పారదర్శ కంగా నిర్వహించాలన్నారు. అభ్యర్థులు తమ పరీక్ష కేంద్రాలకు ఉదయం 07.30 గంటల నుండి 08.30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలి సూచించారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కార్యకలాపాలకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు 7లో




**కొంపముంచనున్న క్రాస్ ఓటింగ్**

**టెన్షన్ టెన్షన్‌గా అభ్యర్థులు..**

**క్రాస్ ఓటింగ్ ఎవరు తలరాత మార్చనుందో..**

**ఇప్పటికే పలు నియోజకవర్గాలలో అభ్యర్థుల అంతర్మదనం**

**గెలుపోటములపై తీవ్ర ప్రభావం**

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: మే 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ భారీగా క్రాస్ ఓటింగ్ జరిగిందనే సమాచారంతో పోటీలు చేసిన అభ్యర్థుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. ముఖ్యంగా ముఖ్యంగా రాజంపేట, కడప పార్లమెంటు పరిధిలో క్రాస్ ఓటింగ్ భారీగా జరిగినట్లు స్పష్టంగా అర్థం అవుతుంది. రాజంపేట పార్లమెంటులో అనేక నియోజకవర్గాలలో ఎంపీ కి ఒకరికి, ఎమ్మెల్యేకి మరొకరికి ఓటు వేసినట్లు పలువురు చెప్తుండడం తో ఈ క్రాస్ ఓటింగ్ ఎవరి కొంప ముంచనుందో అని పలువురు చర్చించుకుంటున్నారు.అలాగే కడప పార్లమెంట్ పరిధిలో వైసిపి నుండి అవినాష్ రెడ్డి, కాంగ్రెస్ నుండి షర్మిల, టిడిపి నుండి భూపేశ్ రెడ్డి పోటీ చేస్తుండడం, వైసిపి, కాంగ్రెస్ అభ్యర్థులు అక్క తమ్ముడు కావడం, ఇద్దరు వైఎస్ కుటుంబ సభ్యులు కావడంతో భారీగా క్రాస్ ఓటింగ్ జరిగినట్లు సమాచారం. ముఖ్యంగా పులివెందులతో పాటు వివిధ నియోజకవర్గాలలో ఎంపీ విషయంలో క్రాస్ ఓటింగ్ జరిగినట్లు స్పష్టమవుతుంది. గతంలో భారీ మెజారిటీతో గెలుపొందిన అసెంబ్లీ అభ్యర్థులు ఈ సారి మాత్రం క్రాస్ ఓటింగ్ తో ఇబ్బంది పడే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

### రాజంపేట పార్లమెంట్ పరిధిలో మునిగేది ఎవరు?

రాజంపేట పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా అందులో పుంగనూరు, తంబళ్లపల్లి నియోజకవర్గాలలో అసెంబ్లీ అభ్యర్థులకు పోటీ చేస్తున్నది ఎంపీ మిధున్ రెడ్డి సొంత వారే కావడంతో అక్కడ క్రాస్ ఓటింగ్ జరిగే అవకాశాలు శూన్యం. అయితే పీలేరు, మదనపల్లి, రాయచోటి, రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గాలలో ఎంపీ కి మిధున్ రెడ్డికి జై కొట్టి ఎమ్మెల్యేకు మాత్రం కూటమి అభ్యర్థులకు చాలామంది క్రాస్ ఓటింగ్ చేశారనే సమాచారం బయటకు వస్తుండడంతో మరి ఆ క్రాస్ ఓటింగ్ ఎవరి కొంప ముంచుతుందో అర్థం కాక అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు. అలాగే కూటమి తరపున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బిజెపి నాయకుడు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి కూడా ఈ క్రాస్ ఓటింగ్ బెడద తప్పడం లేదని పోలింగ్ చూస్తే అర్థమవుతుంది. రాజంపేట పార్లమెంట్ పరిధిలో భారీగా ఉన్న ముస్లింలు అసెంబ్లీకి కూటమి అభ్యర్థికి ఓటు వేసినా పార్లమెంటుకు మాత్రం వైసీపీ లేదా కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసేందుకు ముగ్గు చూపడంతో మరి ఈ ఓటింగ్ కూటమి నాయకుల్లో కూడా టెన్షన్ రేకెత్తిస్తుంది. మొత్తానికి రాజంపేట పార్లమెంటులో క్రాస్ ఓటింగ్ మాత్రం కొన్ని నియోజకవర్గాలలో ఆశ్చర్యకరంగా ఫలితం ఉండే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

### కడప పార్లమెంటులో కాంగ్రెస్ గండం

కడప పార్లమెంట్ పరిధిలో వైయస్ షర్మిల కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్నదంతో ఒకవేళ భారీగా ఓట్లు చీలిస్తే మాత్రం వైసిపికి గండం తప్పదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. వైసిపి కాంగ్రెస్ నుండి వైఎస్ కుటుంబ సభ్యులే పోటీ చేయడంతో షర్మిల తో గతంలో సత్సంబంధాలు ఉన్న చాలామంది నాయకులు ఎంపీగా ఆమెకు మద్దతు ఇచ్చారని ఊహగానాల మధ్య ఫలితం ఎలా ఉండబోతుందోనని పలువురు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా పులివెందుల, జమ్మలమడుగు, కడప, కమలాపురం, ప్రొద్దుటూరు, మైదుకూరు, బద్వేలు నియోజకవర్గాలలో ముస్లింలు కూడా కొంతమేర షర్మిల వైపు మొగ్గు చూపారనే సమాచారంతో చివరివరకు కడప ఫలితం మాత్రం ఉత్కంఠ రేపే అవకాశం ఉందని 4లో




**ఫలితాల లోపల భూములు మింగేయాలా**

**ప్రభుత్వ భూముల్లో యథేచ్చగా బోర్లు**

**ప్రభుత్వ భూముల స్వాహాకు తహతహ**

**ఉన్న కాడికి స్వాహా చేసేందుకు నాయకులు ఆరాటం**

**కొంచమైనా దోచుకునేందుకు చోటా నాయకుల పోరాటం**

పుల్లంపేట, మేజర్‌న్యూస్ : సందులో సడేమియా అంటే ఎవరో మీకు అర్థం అవుతుందా, అదేనండి ఎలాగో ఎన్నికల కోడ్ ఉంది, అధికారులందరూ ఎన్నికల ఫలితాలు రానున్న నేపథ్యంలో హడావిడిగా ఉంటారు, ఈ సమయంలో మారుమూల ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాహా చేయడానికి కొందరు చోట మోటా నాయకులు చిత్తశుద్ధితో స్వాహా చేసేందుకు సిద్ధమయ్యారు. అందుకే సందులో సడే మీయా అంటూ ప్రజలు చమత్కరిస్తున్నారు. పుల్లంపేట మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో మారుమూల ప్రాంతాలలో ఉన్న అటవీ శాఖ అనుకొని ఉన్న భూములపై కొందరి కన్ను పడింది. ఇప్పటికే అనేక ప్రభుత్వ భూములు అన్యక్రాంతమై కబ్జా కోరల్లో చిక్కుకొని వారికి సొంత ఆస్తులుగా మారాయి. అయితే మిగిలిన కొంచెం భూమి కూడా స్వాహా చేసేందుకు రాత్రికి రాత్రి బోర్లు వేస్తూ కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎన్నికల సమయం కావడం ఫలితాల తర్వాత ఎవరు అధికారంలోకి వస్తారో తెలియదు కాబట్టి అంతలోపు ప్రభుత్వ భూములు బోర్లు వేసుకుంటే, ఏదో విధంగా మొక్కలు నాటేసి వ్యవసాయం చేసినట్లు బిల్డప్ ఇచ్చి అడ్డదారిలోనైనా స్వాధీనం చేసుకునేందుకు కొందరు చోట మోటా నాయకులు భారీ పోరాటమే చేస్తున్నారు. అయితే మొన్న జరిగిన ఎన్నికలలో తమ 6లో

# ఓట్ల లెక్కింపునకు కట్టుదిట్టమైన భద్రత

**రాజంపేట పార్లమెంట్ అభ్యర్థులు, ప్రతినిధుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ యం. అభిషిక్త్ కిషోర్**



రాయచోటి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని కట్టుదిట్టమైన భద్రత నడుమ సజావుగా, పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ యం. అభిషిక్త్ కిషోర్ తెలిపారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో 2024 సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు, ఎంసీసీ అమలు, 144 సెక్షన్ పాటింపుపై రాజంపేట పార్లమెంట్ అభ్యర్థులు, ప్రతి నిధులతో జిల్లా ఎస్పీ బి. కృష్ణారావుతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సమావేశం 4లో

# కడప అన్నమాచార్య కళాశాలకు ఎన్బీఏ గుర్తింపు

చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్: కడప రాయచోటి రింగ్ రోడ్డు లోగల అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల (స్వయం ప్రతిపత్తి)కు నేషన్ బోర్డ్ ఆఫ్ అక్రిడేషన్ గుర్తింపు లభించిందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధినేత చొప్ప గంగిరెడ్డి మరియు ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి సంయుక్తంగా మాట్లాడుతూ, ఎన్బీఏ గుర్తింపు కొరకు దరఖాస్తు చేసిన మూడు విభాగాలకు, గత నెల5తేదీ నుండి ఏడవ తేదీ వరకు మూడు రోజులపాటు ఎన్బీఏ బృందం కళాశాలలో పర్యటించి,కళాశాలలో అమలు చేసే విద్యా విధానాలు,ఫలితాలు,ప్లేస్మెంట్, అధ్యాపకులు,పరిశోధనా విభాగాలు,మౌలిక సౌకర్యాలు, విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలు లాం టివి క్షుణ్ణంగా పరీక్షించి,కళాశాలలోని ట్రిబుల్ ఈ, ఈసీఈ మరియు సిఎస్సి విభాగాలకు ఎన్బీఏ గుర్తింపు ప్రధానం చేశారు, అనంతరం కళాశాల వైస్ చైర్మన్ చొప్ప ఎల్లారెడ్డి అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలకు ఎన్బీఏ గుర్తింపు రావడం హర్షించ దగ్గ విషయం అన్నారు, ఈ కార్యక్ర మంలో అన్ని విభాగాధిపతుల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# బకాయి బిల్లుల సమర్పణకు అవకాశం కల్పించండి : యుటిఎఫ్



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్: పిఆర్సికి ముందు చెల్లించాల్సిన డిఏ బకాయిల బిల్లుల చెల్లింపునకు అవకాశం కల్పించాలని కడప జిల్లా ఖజాన శాఖ ఉప సంచాలకులు వెంకటేశ్వర్లను యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు కోరారు. శుక్రవారం జిల్లా ఖజానా కార్యాలయంలో ఖజాన శాఖ ఉప సంచాలకులు వెంకటేశ్వర్లును కలిసి యుటియఫ్ కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ కడప మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సంబంధించిన జూలై 2018 నుండి జూన్ 2021 వరకు 60 నెలలకు సంబంధించిన పది విడతల డిఏ అరియర్స్ బిల్లులు అనేక మార్లు ఖజానా శాఖకు సమర్పించినప్పటికీ వాటిని ఆమోదించక పోవడం వల్ల ప్రస్తుతం తిరిగి బిల్లుల సమర్పించుటకు అవకాశం లేకుండా పోయిందని డి ఏ అరియర్స్ కు సంబంధించిన టైల్స్ డిడిఓ లాగిన్ లో ఓపెన్ చేయవలసిందిగా కోరారు. జిల్లాల విభజన తదితర కారణాల వల్ల చాలామంది ఉద్యోగ ఉపాధ్యాయులు బిల్లులు సమర్పించలేక పోయారని వాటిని ప్రస్తుతం సమర్పించుటకు అవకాశం కల్పించాలని కోరారు. ఖజానా శాఖ ఉపసంచాలకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమస్యను రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా బిల్లులు సమర్పించుటకు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శి సివి రమణ ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, బత్తుల చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ, వీరన్న పాల్గొన్నారు.

# మాధవి హాస్పిటల్‌లో ఇహెచ్ఎస్ సేవలు



పీలేరు మేజర్ న్యూస్ పిలేరులోని మాధవి హాస్పిటల్ లో ఈ హెచ్ ఎస్ సేవలు అందుబాటులోకి వచ్చాయని డైరెక్టర్,ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ఎ. మాధవి రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు వైద్య సేవలు పొంద వచ్చును. పది సంవత్సరాలుగా పీలేరు పరిసర ప్రాంతాల ప్రజలకు ముఖ్యంగా గర్భిణులు, సంతాన లేమితో బాధపడే వారికి వైద్య సేవలు అంది స్తుంది. అత్యాధునిక ల్యాబ్‌తో పాటు లాప్రాస్కోపిక్ పరీక్షలు అందుబాటులో ఉన్నాయి. గతంలో ఎన్నో హైరిస్క్ కేసులకు వైద్యం అంద జేశారు. ఈ హెచ్ ఎస్ సేవలు అందుబాటులోకి రావటంతొ మరిన్ని సేవలు అందించే అవకాశం వచ్చిందని దీన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మాధవి రెడ్డి కోరారు.

# నేటి నుంచి చౌడేశ్వరి అమ్మవారి తిరుణాల



గాలివీడు, మేజర్ న్యూస్ మండలంలోని పూలుకుంట పంచాయతీలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మ వారి తిరుణాల నేటి నుంచి ప్రారంభం కానున్నదని నిర్వాహకులు తెలిపారు. శనివారం రాత్రికి అమ్మవారికి చాందిని బండ్లు ఏర్పాటు చేయ నున్నారని ఆదివారం బోనాలు కార్యక్రమం నిర్వహించి ఉన్నారని తెలిపారు. శుక్రవారం అమ్మవారిని పూలకుంట, బోరెడ్డి గారిపల్లి పంచాయతీలోని వివిధ పల్లెల యందు అమ్మవారిని గ్రామోత్సవాన్ని నిర్వహించారు. పూలు కుంట రెడ్డివారి పల్లె చెందిన రెడ్డివారి వంశస్థులు మొదటి పూజ అమ్మవారికి ఏర్పాటు చేయడంతో తిరుణాల ప్రారంభం కానున్నది.

# కౌంటింగ్ ఏజెంట్లకు శిక్షణా తరగతులు




పీలేరు మేజర్ న్యూస్ జూన్ 4వ తేదీన జరిగే ఎన్నికల ఫలితాలు కౌంటింగ్ పై శుక్రవారం సాయంత్రం స్థానిక యమ్ఆర్వో కార్యాలయం లో అవగాహన శిక్ష తరగతులు జరిగాయి యమ్ఆర్వో పీలేరు నియోజకవర్గం ఎన్నికల అధికారి మహబూబ్ సాహెబ్ మాట్లాడుతూ కౌంటింగ్ రోజునా గంటకు ముందే వారి వారికి నిర్దేశించిన ప్రదేశంలో రావాలని ఏజెంట్లు అందరూ ఎన్నికల అధికారి ఇచ్చినా ఉత్తర్వులను తీసుకొని రావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓట్లు నమోదు అధికారిని యస్. రమ, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ సుబ్ర హ్మణ్యం, అన్ని పార్టీలకు చెందిన ఏజెంట్లు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీలు




పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య ఆరోగ్యసేవలు వాటి అమలులో జరుగుతున్న జాప్యం మరియు లోపాల పరిశీలనలో భాగంగా జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డా. శశిభూషణ్ రెడ్డి, జిల్లా గణాంకాధికారి రమేష్ రెడ్డి, జాతీయ ఆరోగ్యమిషన్ జిల్లా ప్రోగ్రాం అధికారి నారాయణ, ఉప గణాంకాధి కారి హరినాథ్, మేనేజ్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టం అధికారి రాజశేఖర్ తో కూడిన జిల్లా టాస్క్ పోర్స్ బృందం సభ్యులు ఈ రోజు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నగరిగుట్ట పరిధిలోని శ్రీరామ టెంపుల్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (గ్రామ ఆరోగ్యశాల)ను సందర్శించి విస్తృతంగా తనిఖీ నిర్వహించింది. ఈ తనిఖీలలో శ్రీరామ టెంపుల్ గ్రామ ఆరోగ్యశాల ద్వారా అందుతున్న ఆరోగ్య సేవలపట్ల సంతృప్తిని వ్యక్తపరచి సదరు సిబ్బందిని ముందుండి నడిపిస్తున్న వైద్యాధికారులు డా. శాంతి కుమార్ మరియు డా. ప్రత్యూషను అభినందించారు. ఈ సందర్శనకు ముందు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఆరోగ్య పర్యవేక్షకులు, సామాజిక ఆరోగ్య అధికారులు, బహుళార్థ సాధక ఆరోగ్య సహాయకులు, ఏఎన్ఎమ్. ఆశలతో సమావేశం ఏర్పాటు చేసి వైద్య ఆరోగ్యసేవలు వాటి అమలులో జరుగుతున్న జాప్యం లోపాల నివారణ విషయాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పనితీరు బాగున్న వారిని అభినందించడమే కాక పనితీరు సరిగాలేని వారిపట్ల త్రీవ్ర చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని హెచ్చరించారు.

# మిట్స్ కళాశాలకు నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడిటేషన్ గుర్తింపు



కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ ) కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ (మిట్స్ కళాశాల)కు నేషనల్ బోర్డు అఫ్ అక్రిడిటేషన్ గుర్తింపు లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ అక్రిడిటేషన్ 2024-25 సంవత్సరము నుండి 2026-27 మూడు సంవత్సరాల పాటు,అంటే జూన్ 30,2027 వరకు ఈ గుర్తింపు లభించిందని ఆయన అన్నారు. కళాశాలలోని అండర్ గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాంలు అయిన సివిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగుకు పోస్ట్ గ్రాడ్యుయేషన్ ప్రోగ్రామ్స్ అయిన ఎం.సి.ఏ, ఎం.బి.ఏ ప్రోగ్రాంలకు ఇదివరకే నేషనల్ బోర్డు అఫ్ అక్రిడిటేషన్ గుర్తింపు ఉన్నదని ఇప్పుడు అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రాం అయిన కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీకు కూడా గుర్తింపు లభించిందని ఆయన అన్నారు. అకడమిక్ ప్రోగ్రాంల అన్ని అంశా లను మూల్యాంకనం చేసి, క్యాంపస్‌కు (ఎన్.బి.ఏ) నిపుణుల కమిటీ ఇటీవలి తనిఖీ చేసి ఈ అక్రిడిటేషన్ లభించిందని ఆయన అన్నారు. ఈ అక్రిడిటేషన్ ద్వారా తమ కళాశాలలోని విద్యార్థులు ప్రపంచంలోని అగ్రశ్రేణి విశ్వవిద్యా లయాల లో హయ్యర్ ఎడ్యుకేషన్ అడ్మిషన్లు ప్రముఖ బహుళ-జాతీయ కంపెనీలలో ఉపాధిని పొందడంలో సహాయపడుతుందని, మూల్యాంకనం వాషింగ్టన్ నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుందన్నారు. ఈ గుర్తింపు లభించ డానికి కృషి చేసిన కళాశాల అధ్యాపకులకు, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల కృతజ్ఞతలు తెలియ జేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి,పార్క్ కో-ఆర్డినేటర్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

# వెలుగు సంస్థలో వరల్డ్ స్కిజోఫ్రీనియా డే



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లె మండలం,కోళ్లబైలు పంచాయతీ, అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థలో వరల్డ్ స్కిజోఫ్రీనియా డేను సిబ్బంది, పిల్లల మధ్యన జరుపుకున్నారు. శుక్రవారం వెలుగు చిన్నారి గాయత్రి ప్రార్థనతో కార్యక్రమాన్ని ప్రారంభించగా ముఖ్య అతిథులుగా వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనా కుమారి విచ్చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది స్వీటీ మాట్లాడుతూ మినిస్ట్రీ అఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ మరియు నేషనల్ ట్రస్ట్ ఆదేశాల మేరకు వరల్డ్ స్కిజోఫ్రీనియా డే మే 24న జరుపుకుంటున్నామని తెలిపారు. స్కిజోఫ్రీనియా ఒక మానసిక రుగ్మతని,ఈ రుగ్మత బారిన పడిన వ్యక్తులు ఎక్కువ కాలం భ్రమలు మరియు భ్రాంతుల మధ్యన గడిపేస్తారని చివరగా తమ ప్రాణాలకు హాని కలిగించు కుంటున్నారని తెలిపారు. భావితరాలకు ప్రతి ఒక్కరికి మానసిక ఆరోగ్యం అవసరమని దాన్ని కాపాడుకోవడం మన బాధ్యతని తెలిపారు. ధ్యానము, ప్రార్థన మానసికంగా ధృడంగా ఉండడం, ధూమపానానికి, మద్య పానానికి దూరంగా ఉండాలని తెలిపారు. కన్వీనర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పాజిటివ్ ఆలోచనలు,పాజిటివ్ వాతావరణంలో మన మందరం ఉండాలని కోరారు. కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి,ప్రిన్సిపాల్ లీనా కుమారి,సిబ్బంది చిన్నారులు పాల్గొన్నారు.

# 28 నుండి గంగమ్మ తిరుణాల

పెండ్లిమర్రి మేజర్ న్యూస్: మండలంలోని పగడాల పల్లి గ్రామంలో వెలసియున్న గంగమ్మ దేవత తిరుణాల ఈనెల 28,29 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వాహకులు తెలిపారు. సీతారామ కోలాట బృందంచే కోలాటం, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తాదులెల్లరు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

# నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ లో ఈనెల 13వ తారీఖున జరిగిన శాసనసభ పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా 9 చోట్ల ఈవీఎం లు పగలగొట్టారని సీఈవో ముఖేష్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా తెలియ జేయడం జరిగింది, కానీ ఎక్కడ కూడా ఎవరి పైన కేసు నమోదు చేయలేదని ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. ఆయన పోరుమామిళ్లలోని స్వగృహం నందు మాట్లాడుతూ మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎం పగలగొట్టారని ఈ విషయం 20వ తేదీ తర్వాత తెలుగుదేశం నేత నారా లోకేష్ ఖాతాలోకి ఎక్కడి నుండి వచ్చింది అది వారు బయటపెట్టడం పలు అనుమానాలకు తావిస్తుంది ఎందుకంటే, పోలింగ్ బూత్‌లో ఎవరు కూడా బయట వ్యక్తులు వీడియో తీసేదానికి అనుమతి లేదు కానీ ఆ వీడియో ఒక సెల్ ఫోన్ ద్వారా ఒక నిమిషం పాటు బయట పెట్టడం జరిగింది అంతకు ముందు బూతులో జరిగింది కానీ ఆ తర్వాత జరిగింది కానీ బయటికి రాలేదు. అధికారులు కానీ ఎలక్షన్ కమిషన్ కానీ ఈ విషయం ఎక్కడ చూపించలేద న్నారు. బూతులో ఉన్న ఏజెంట్లను బయటికి లాగి బయట వారిపై దాడి చేయడం వారు ఆసుపత్రి పాలు కావడం మీడియా ద్వారా బయటికి రావడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి 13వ తారీకు నుండి 20 తేది వరకు మాచర్ల లో ఉన్నప్పటికీ ఆ సమయంలో ఆయన పైన కేసు లేదని, తర్వాత ఈ వీడియో బయటికి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే పై కేసు 13వ తారీఖున ఎఫ్ఐఆర్ నమోదయిందని సీఈవో ముఖేష్ కుమార్ బుధవారం ప్రెస్ మీట్ లో చెప్పడం జరిగింది. టిడిపి నేత చదలవాడ ఆసుపత్రిలో మారనా యుధాలు, పెట్రోల్ బాంబులు దొరకడం ఆయన పైన కేసు నమోదు చేయకపోవడం చిట్ అధికారుల దృష్టికి తీసుకు పోవడం కూడా జరిగింది. వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీని వాసులు రెడ్డి ఇంటిపై పోలింగ్ రోజున ఒరిస్సా నుండి వచ్చిన బౌన్ స ల అల్లరి మూకలు అక్కడ ఉన్న కార్లను ఫర్నిచర్లను ధ్వంసం చేసి ఎమ్మెల్యే మామ కంజు ల కోటిరెడ్డి పై హత్య యత్నానికి పాల్పడ్డారన్నారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఇంటిపై పోలీసులే ఎమ్మెల్యే ఇంట్లోలేని సమయంలో తలుపులు పగలగొట్టి లోపలికి పోయి ఫర్నిచర్, కంప్యూటర్స్, సీసీ కెమెరా లు ధ్వంసం చేయడం జరిగిందని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అంతటికి కారణం తెలుగు దేశం నేత నారా చంద్రబాబు సలహా మేరకు నిమ్మగడ్డ రమేష్, పర్ల రామయ్య, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి ద్వారా వారికి నచ్చిన పోలీస్ అధికారులను నియమిం చడం జరిగిందన్నారు. అందువల్లే ఎక్కడ అధికారులను మార్చారో అక్కడే ఘర్షణలు, విధ్వంసం జరిగిందని అదే కాకుండా తిరుపతి యూనివర్సిటీ దగ్గర జరిగిన ఘర్షణలకు టిడిపి అల్లరి మూకలే కారణమని అన్నారు. ఎలక్షన్ కమిషన్ పోలీస్ అధికారులు నిష్పక్షపా తంగా ఎంక్వయిరీ చేసి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈరోజు హైకోర్టులో కూడా ఎమ్మెల్యే లు రామకృష్ణారెడ్డి, పెద్దారెడ్డి ,శ్రీనివాసులు రెడ్డి లను హైకోర్టు ఆరో తేదీ వరకు అరెస్ట్ చేయవద్దని చెప్పడం జరిగిందని అన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 24 మందికి ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు పూర్తి చేయడం జరిగిందని అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక సొసైటీ కాలనీలో గల లయన్స్ కంటి ఆసుపత్రి నందు క్యాటరాక్ట్ సర్జరీలు పూర్తి చేసుకొన్న వారికి వైద్యులు సలహాలు,సూచనలతో మందులను అందజేసిన అనంతరం వారిని వారి ఇండ్లకు పంపడం జరిగింది.లయన్స్ ఆఫ్ మదనపల్లి,లయన్స్ కంటి ఆసుపత్రిలో ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.లయన్ డాక్టర్ నివేదిత ఆధ్వర్యంలో క్యాటరాక్ట్ సర్జరీలు విజయవంతంగా పూర్తి చేశారని చెప్పారు.ఈ సందర్భంగా అప్పిన పల్లి భాస్కరాచారి మాట్లాడుతూ అంధత్వాన్ని రూపుమాపే లక్ష్యంగా లయన్స్ క్లబ్ సేవలు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.ఇందులో భాగంగానే తరచుగా క్యాంపులు ఏర్పాటు చేసి కంటిలో శుక్లం వున్న వారిని గుర్తించి ఉచితంగా క్యాటరాక్ట్ సర్జరీలు పూర్తి చేసి,వారికి కంటి వెలుగులు అందిస్తున్నట్లు వెల్లడించారు.ఇప్పటికే వంద లాది మందికి శస్త్రచికిత్సలు అందజేసిన ఈ కార్యక్రమం ముమ్ముందు కొనసాగు తుంద న్నారు.కార్యక్రమంలో ఎంజేఫ్ పిఆర్ఓ లయన్ గౌతమ్ రెడ్డి ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# కౌంటింగ్ సమయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

## ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటేష్



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: జూన్ 4న నిర్వహించే ఓట్ల లెక్కింపు ప్రక్రియలో అలసత్వానికి చోటు లేదని అందరూ అప్రమత్తంగా ఉండాలని రిటర్నింగ్ అధికారి వెంకటేష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఆయన సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల కౌం టింగ్ ప్రక్రియ కడప లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ కళాశాల నందు జరుగుతుందన్నారు. పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంల లెక్కింపు ఎలా చేయాలి అన్నదానిపై వివరించారు. లెక్కింపు కేంద్రంలో అసెంబ్లీకి 14 టేబుల్, పార్లమెంటుకు 14 టేబుల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వీటికి సంబంధించి అధికారులను నియమించడం జరిగిందన్నారు. ఎన్నికల కౌంటిం గ్ అధికారులు ఎలక్ట్రానిక్ మొబైల్ వంటి వాటిని కౌంటింగ్ కేంద్రంలోనికి తీసుకొని వెళ్ళకూడదు అని అన్నారు. కౌంటింగ్ నిర్వహించే సమయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఎటువంటి ఆరోపణలకు తావు ఇవ్వ కూడ దని ఎన్నికల కౌంటింగ్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పులి వెందుల తహసిల్దార్ రమేష్ బాబు, డిటి లు మల్లికార్జున, త్రిభువన్ రెడ్డి, రెడ్డి లక్ష్మి ఎన్నికలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# గ్రామంలో ప్రశాంత వాతావరణం కలిగి ఉండాలి





ఒంటిమిట్ట మేజర్ న్యూస్.24 జిల్లాస్థాయి పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ పురుషోత్తమ రాజు, సబ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రావు, క్రింది స్థాయి పోలీస్ సిబ్బందితో శుక్రవారం ఒంటిమిట్ట మండలం చిన్న కొత్తపల్లి గ్రామంలో అనుమానాస్పద ఇళ్లలోనీ పరిసరాలలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ముందుగా వారు అనుమానా స్పద పరిసరాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ గ్రామస్తులతో మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ ఉన్న నేపథ్యంలో తనిఖీలు నిర్వహించడంజరిగిందన్నారు. గ్రామంలోని ప్రజలు గలాటాలకు, తగువులాటలకు పాల్పడినట్లయితే శాఖపరంగా తగు చర్యలు ఉంటా యన్నా రు. అసాంఘిక చర్యలకు పాల్పడిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. ప్రధానంగా బెట్టింగులకు పాల్పడి నట్లయితే కఠినమైన చర్యలు ఉంటాయన్నారు. యువకులు జాగ్రత్తగా ఉండాలని తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఈ సందర్భంగా ఆయన గ్రామ స్తులకు హితువు పలికారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ హర్ష వర్ధన్, పోలీసులు ఉన్నారు.

# వ్యవసాయ కార్మికుల కోసం ఉద్యమాలు




బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : వ్యవసాయ కార్మికుల జీవితాల్లో గణ నీయమైన అభివృద్ధి జరగా లంటే భూ సంస్కరణలు అమలు జరగడమే మార్గమని అందుకోసం వ్యవసాయ కార్మిక సంఘం దేశ వ్యాప్త ఉద్యమాలు చేపడుతుందని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి విక్రమ్‌సింగ్ అన్నారు. ప్రముఖ పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్‌లో నిర్వ హించిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలు శనివారం ముగిసాయి. ఈ సమావేశంలో విక్రమ్ సింగ్ మాట్లా డుతూ వ్యవసాయ కార్మికుల సమస్యల పరిస్కారం కోసం దేశవ్యాప్త ఉద్యమాలు బలోపేతం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్ర ప్రభు త్వం అవలంభిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాల వలన వ్యవసాయ రంగం కుదెలు అవుతున్నదని వివరించారు. రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు మాట్లా డుతూ ఉపాధి పని ప్రదేశాల్లో పర్యటనలు చేసి సమస్యలు గుర్తించి వాటి పరిస్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, రవి, నారా యణ, పుల్లయ్య, అన్వేష్, ఓబులరాజు, పెద్దన్న, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# నేత్ర పర్వంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం



బద్వేలు మేజర్ న్యూస్: బద్వేలు మున్సిపాలిటీ వల్లలవారిపల్లె గ్రామంలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం శుక్రవారం నేత్రపర్వంగా జరిగింది బద్వేలు మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగళరెడ్డి దంప తులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ఎంతో భక్తితో స్వామివారి కార్యక్రమం జరిపించారు. కళ్యాణానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అన్న ప్రసాదం చేశారు కళ్యాణ మహో త్సవం లో ప్రముఖ కాంట్రాక్టర్ ప్రసాద్ రెడ్డి అడా ఛైర్మన్ సింగసాని గురు మోహన్ వైకాపా నాయకుడు సింగసాని శివయ్య తెలుగుదేశంపార్టీ నాయకులు మిత్తి కాయల రమణ వేణుగోపాల్ రెడ్డి బి. సి.నాయకుడు వేణుగోపాల్ పాల్గొన్నారు

# సూపర్వైజర్ డిప్టేషన్ రద్దు చేయాలి



జమ్మలమడుగు మేజర్ న్యూస్ జమ్మలమడుగు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని వద్దిరాల సెక్టార్‌లోని చిన్న కొమెర్ల అంగన్వాడి కేంద్రం లో గురువారం నిర్వహించిన అంగన్వాడి సెక్టర్ సమావేశంలో అంగన్వాడి కేంద్రంలో సరైన వసతులు లేదని ఓ విలేఖరి ఫోటో తీసిన సంద ర్భంలో సెక్టార్ మీటింగ్ నిర్వహిస్తున్న సూపర్వైజర్ హేమలత అంగన్వాడి కార్యకర్త కృపామనిని కులం పేరుతో దూషి స్తూ అసభ్య పదజాలం వాడడం జరిగింది అక్కడే ఉన్న కొంత మంది అంగన్వాడి కార్య కర్తలు వారించిన వారందరిని కూడా అసభ్యకరంగా మాట్లాడినట్టు వారన్నారు వెంటనే విచారం జరిపించి ఆమెపై చర్యలు తీసుకొని డిప్టేషన్ రద్దు చేయవలసిందిగా ఈ సందర్భంగా సంబంధిత అధికారులను వారు కోరారు సమావేశంలో జమ్మల మడుగు ఎఐటియుసి ఉపాధ్యక్షుడు ప్రసాద్ అంగన్వాడి యూనియన్ నాయ కులు భాగ్యమ్మ లక్ష్మీదేవి అంగన్వాడి కార్యకర్త కృపామని పాల్గొన్నారు.

# గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండల పరిధిలోనీ కుంభగిరి , ఎస్ వెంకటాపురం గ్రామాలలో బద్వేల్ రూరల్ సీఐ విక్రమ్ సింహ, ఎస్సై రవి కుమార్, అట్లూరు ఎస్సై కేసీ రాజు వారి సిబ్బందితో కలిసి శుక్ర వారం కార్డెన్ సెర్చ్ నిర్వ హిం చారు గ్రామాల్లోని ప్రజలతో మీటింగ్ నిర్వహించి జూన్ 4వ తేదీన రాష్ట్రంలో ఎన్నికల ఫలితాల నేపథ్యంలో మండలంలో ఎవరూ కూడా అల్లర్లు చేయకూడదని గ్రామాలలో ప్రశాంతమైన వాతావరణం ఉండేలా చూడాలని గొడవలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కేసులు బుక్ చేసి రిమాండ్‌కు పంపిస్తామని గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా ప్రజలందరూ సహకరించాలని ఎక్కడైనా ఏదైనా కూడా గొడవలు జరిగినా అల్లర్లు చేసే దానికి ప్రయత్నించిన కూడా మీకు తెలిసిన వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని బద్వేల్ రూరల్ సీఐ విక్రమ్ సింహ, ఎస్సై రవికుమార్, అట్లూరు ఎస్సై కేసిరాజు పేర్కొన్నారు

# రాజంపేట మనదే .. రాష్ట్రము మనదే..

## పోతుగుంట రమేష్ నాయుడు

రాజంపేట, మేజర్‌న్యూస్ : రాజంపేట మనదే, రాష్ట్రము మనదేనని, కూటమి 130 స్థానాలలో విజయం సాధిస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు తెలియజేశారు. శుక్రవారం రాజంపేటలోని బిజెపి పట్టణ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమికి 130 సీట్లు రావడం ఖాయమని, ఎందుకనగా గత ఐదు సంవత్సరాల నుండి ప్రజలు రాక్షస పాలనతో విసిగిపోయినారని, అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, రాష్ట్రం అభివృద్ధి ఏమోగానీ రాష్ట్రం తిరోగమన దిశలో బీహార్ కన్నా అధ్వాన స్థితిలో ఉన్నదని, ప్రజలు యువకులు మేధావులు ఉద్యోగస్తులు అందరూ గుర్తించి అధిక సంఖ్యలో ఓట్లు వేయడం జరిగిందని, ముఖ్యంగా ఇతర రాష్ట్రాల్లో హైదరాబాదు బెంగళూరు ఉన్న వారందరూ కూడా స్థానికంగా అక్కడ ఎన్నికలు జరుగుతున్నా కూడా రాష్ట్రంలో ఓటు వేయాలని ప్రజలందరూ ఒకరోజు ముందే వచ్చి ఇక్కడ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఇదంతా కూడా ప్రభుత్వ వ్యతిరేక ఓటు అని అన్నారు. ముఖ్యంగా ఉద్యోగస్తులు అందరూ తమ పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 80 శాతం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేశారని, రైతులు మహిళలు ఈ ఐదు సంవత్సరాలలో పూర్తిగా నష్టపోయినారని , అన్ని వర్గాల వారు కూడా అధిక సంఖ్యలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు వేశారని వీటన్నిటిని దృష్టిలో పెట్టుకున్నప్పుడు కచ్చితంగా రాష్ట్రంలో ఎన్డీఏ కూటమికి 130 పైచిలుకు సీట్లు రాబోతున్నాయని, అటు కేంద్రంలో ఇటు



రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉండాలని ప్రజలు కోరుకున్నారని, ఎందుకంటే కేంద్ర సహకారంతోనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని దాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని అటు బిజెపికి ఇటు జనసేనకు టిడిపికి ప్రజలు పూర్తిగా మద్దతు ఇచ్చారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగల ఆదినారాయణ, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి హరిప్రసాద్, బిజెపి మండల ఉపాధ్యక్షులు డాక్టర్ రేణు ప్రసాద్ రాజు, బిజెపి పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ, బిజెపి ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు రమణాచారి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు : డీఎస్పీ చైతన్య




రాజంపేట, మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికల ఫలితాల రోజు నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని డిఎస్పి చైతన్య తెలియజేశారు. శుక్రవారం రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం నందు జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల రోజు పాటించవలసిన నిబంధనలను అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని పొలిటికల్ పార్టీలకు,వారి ప్రతినిధులకు " పీస్ కమిటీ మీటింగ్"ను రాజంపేట సబ్ కలెక్టర్ వారి కార్యాలయము నందు నిర్వహించారు. ఈ సమావేశమునకు అన్ని రాజకీయ పార్టీల నుంచి ప్రతినిధులు, పోలీసు శాఖ వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజంపేట డిఎస్పి చైతన్య మాట్లాడుతూ శాంతిభద్రతలకు భంగం వాటిల్లిన, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల ఫలితాల రోజు ఎలాంటి బాణాసంచా కాల్చుటకు అనుమతి లేదని, అలాగే ఎన్నికల ఫలితాల సమయం నందు, కౌంటింగ్ ఏజెంట్లుగా నియమింపబడు వారికి తగిన సూచనలను, రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, మోహన రావు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజంపేట రూరల్ సిఐ మంజునాథ రెడ్డి, మన్నూరు సిఐ రవీంద్ర, రాజంపేట పట్టణ సిఐ మద్దయ్య చారి, రైల్వే కోడూరు సిఐ తో పాటు నందలూరు, చిట్వేలి ఎస్సైలు పాల్గొన్నారు.

# కొంపముంచనున్న క్రాస్ ఓటింగ్

మొదటిపేజీ తరువాయి

పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ వైసీపీ, టిడిపి అభ్యర్థులతో పాటు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ షర్మిల భారీగా ఓట్లు రాబట్టుకుంటే మాత్రం క్రాస్ ఓటింగ్ దెబ్బతో ఫలితాలు తారుమారయ్యే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. మరి రాజంపేట పార్లమెంటు స్థానానికి అయినా కొంచెం స్పష్టత ఉంది కానీ, కడప పార్లమెంటు స్థానానికి మాత్రం ఫలితాలు వెలువడే వరకు క్రాస్ ఓటింగ్ దెబ్బకి ఎవరు క్రాస్ లో నిలబడతారో అంత పట్టడం లేదు. మరి చూడాలి క్రాస్ ఓటింగ్ ఎవరి కొంప ముంచనుందో ఎవరికి అదృష్టం గా మారనుందో.

# ఓట్ల లెక్కింపునకు కట్టుదిట్టమైన భద్రత

మొదటిపేజీ తరువాయి

నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన రాజకీయ పార్టీ అభ్యర్థులు, ప్రతినిధులందరికీ ధన్యవాదాలు తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలో నిరంతర నిఘా కెమెరాలు, ప్రత్యేక భద్రతా చర్యలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. రాజంపేట పార్లమెంటుకు జిల్లా వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజక వర్గాలు మరియు పుంగనూరు తో కలిపి మొత్తం 79.12శాతం పోలింగ్ నమోదయిందన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్, పార్లమెంట్ సెగ్మెంట్‌కు విడివిడిగా ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలలో 14 చొప్పున ఈవీఎం కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేశామని, అలాగే రాజంపేట పార్లమెంటు పరిధిలో పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు ప్రత్యేకంగా ఒక కౌంటింగ్ కేంద్రంలో 20 టేబుళ్లను ఏర్పాటు చేయడమైనదన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ప్రతి టేబుల్‌కు ఒక ఏజెంట్‌ను నియమించు కోవచ్చునన్నారు. కౌంటింగ్‌కు మూడు రోజుల ముందే ఏజెంట్ల వివరాలు ఇవ్వాలని కోరారు. ఏజెంట్లు అందరూ ఓట్ల లెక్కింపు రోజున ఉదయం ఏడు గంటలకు కౌంటింగ్ కేంద్రంలో ఉండాలన్నారు. వారికి కేటాయించిన నియోజకవర్గం కౌంటింగ్ కేంద్రంలో సంబంధిత టేబుల్ వద్దనే ఏజెంట్లు కూర్చోవాలన్నారు. ఓట్ల లెక్కింపు రోజున ఉదయం 6 గంటలకు అబ్జర్వర్లు, అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూములు ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. ఉదయం ఎనిమిది గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియ, 8.30 గంటలకు ఈవీఎం కౌంటింగ్ మొదలుపెట్టడం జరుగు తుందన్నారు. పార్లమెంట్ పరిధిలోకి వచ్చే పుంగనూరు నియోజక వర్గానికి సంబంధించి చిత్తూరు జిల్లాలో లెక్కింపు చేసి వివరాలను ఇక్కడికి పంపుతారన్నారు. అభ్యర్థులు, ఏజెంట్లకు ఐడి కార్డు, బ్యాడ్జి, ఫామ్ 18 జారీ చేస్తామని అవి చూపించిన వారిని కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతిస్తారన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కౌంటింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్స్ ను అనుమతించమన్నారు. కౌంటింగ్ కేంద్రం ఉన్న ప్రాంతాన్ని "నో డ్రోన్ ఫ్లై జోన్" గా ప్రకటించడం జరిగిందన్నారు. కౌంటింగ్ కేంద్రంలో అందరూ ప్రశాంతంగా, క్రమశిక్షణతో ఉండాలని చెప్పారు. కౌంటింగ్ సందర్భంగా నిబంధనలను అతిక్రమించి ఎవరైనా అతిక్రమించి ప్రవర్తించిన, ఇబ్బందులు కలగజేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటారని చెప్పారు. భద్రతా చర్యల్లో భాగంగా జూన్ 1వ తేదీ నుండి 6వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి, 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ప్రత్యేక నిఘాతో పాటు భద్రతా చర్యల్లో భాగంగా పోలీసు ఆంక్షలను కఠినతరం చేయడం జరుగు తుందన్నారు. గెలుపు ఓటములను సమభావంతో తీసుకోవాలన్నారు. ఎవరు కూడా క్షణికావేశాలకు లోను కారాదని సూచించారు. విజయ యాత్రలు, బాణాసంచా కాల్చడం నిషేధం అన్నారు. అందరూ సహకరించి ఓట్ల లెక్కింపు ప్రక్రియలు విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా ఎస్పీ బి కృష్ణారావు మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద అత్యంత పటిష్టంగా మూడు అంచల విధానంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జూన్ 6 వరకు జిల్లాలో మోడల్ కోడ్ అమల్లో ఉంటుందని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. కౌంటింగ్ కేంద్రంలో ప్రతి ఒక్కరూ శాంతియుతంగా ఉంటూ ప్రశాంత కౌంటింగ్ కు సహకరించాలన్నారు. ఎవరైనా గొడవలు, అల్లర్లు సృష్టించాలని చూస్తే ఎవరినైనా ఉపేక్షించమని, పరిధి దాటిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, వీలైతే అరెస్టు కూడా చేయడం జరుగుతుందన్నారు. ఓట్ల లెక్కింపు అనంతరం విజయ యాత్రలు, బాణా సంచాలు కాల్చడం నిషేధించడం అయినదని చెప్పారు. జూన్ 19 వరకు జిల్లాలో బిఎస్ఎఫ్ ఫోర్స్ ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సహకరించి ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపుకు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సత్యనారాయణ రావు, పార్లమెంట్ పోటీ అభ్యర్థులు, జనరల్ ఏజెంట్లు, ఆర్గనైజడ్ ప్రతినిధులతో పాటు.. సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రకు వెళుతున్న ఉస్మాన్ భాషాకు ఘనసన్మానం

### హజ్ యాత్ర చేయడం అదృష్టంగా భావించాలి జామియా మసీదు పీఠాధిపతి సాదిక్ పాషా ఖాద్రీ



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు పట్టణంలోని ప్రముఖ ముస్లిం మైనార్టీ నాయకులు, పీస్ కమిటీ సభ్యులు షేక్ ఉస్మాన్ భాష ఈనెల 28వ తేదీ ప్రపంచంలోనీ ముస్లింలు అందరికి పవిత్ర ప్రదేశమైన మక్కా ప్రాంతానికి కుటుంబ సమేతంగా హజ్ యాత్ర చేయడం కోసం వెళుతున్నారు. ఈ సందర్భంగా పీస్ కమిటీ సభ్యులుగా అనేక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పనిచేస్తూ జమ్మలమడుగు పత్రికలో పాత్రికేయులుగా విధులు నిర్వహిస్తున్న షేక్ ఉస్మాన్ భాష కుటుంబ సమేతంగా పవిత్ర హజ్ యాత్ర చేస్తున్న సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం జుమ్మా నమాజ్ అనంతరం స్థానిక జామియా మసీదు నందు మసీదు పీఠాధిపతి సయ్యద్ షా సాదిక్ పాషా ఖాద్రి ఆధ్వర్యంలో జామియా మసీదు అభివృద్ధి కమిటీ సభ్యులు షేక్ ఉస్మాన్ భాష మరియు ఆయన కుమారుడు షేక్ సల్మాన్ భాషలను కాశ్మీర్ శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పీఠాధిపతి మాట్లాడుతూ జమ్మలమడుగు పట్టణం నుంచి అనేకమంది పవిత్ర హజ్ యాత్ర చేయటానికి వెళుతున్నారని ఈ హజ్ యాత్ర 45 రోజుల పాటు ఉంటుందని తెలిపారు. ముస్లింలు ప్రతి ఒక్కరు తమ జీవిత కాలంలో హజ్ యాత్ర చేయడం ఎంతో అదృష్టమని తెలిపారు. జీవితంలో ఎన్నో పుణ్యకార్యాలు చేస్తే తప్ప హజ్ యాత్ర చేయడం సాధ్యమన్నారు. తమ జీవిత కాలంలో చేసిన పాపాలన్నీ క్షమించబడతాయని తెలిపారు ప్రతి ఒక్కరూ అల్లాహ్ చూపించిన మార్గంలో సత్కార్యాలు చేయాలని తోటి మానవులకు ఇబ్బందుల్లో ఉన్న వారికి సహాయ సహకారాలు అందించాలని, పేద సాధలకు తమ వంతుగా ఆర్థికంగా సహాయం చేయాలని అప్పుడే అల్లా తమ జీవిత కాలంలో చేసిన పాపాలు మన్నించ బడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# జిల్లేడుపాలు తాగి యువకుడు ఆత్మహత్యా యత్నం

మదనపల్లె క్రైమ్, మెజర్‌న్యూస్: పీటీఎం మల్లెలకు చెందిన రెడ్డప్ప కొడుకు కె.రాజా (26), గత కొంతకాలంగా కడుపునొప్పితాళలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. పలుచోట్ల ప్రైవేటు ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స చేయించిన వ్యాధి నయం కాలేదని నస్తాపం చెందాడు. ఊరికి సమీపంలోని జిల్లేడు చెట్ల వద్దకు వెళ్లి వాటి పాలు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబీకులు బాధితున్ని బి.కొత్తకోటకు తరలించి, అక్కడ నుంచి మదనపల్లెకు తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటున్నాడు.



# నాలుగు దశాబ్దాలుగా నెరవేరని ప్రజల కల



బద్వేలు మేజర్ న్యూస్: బద్వేలు మీదుగా కొత్త రైల్వే లైన్ ప్రసక్తి లేకుండా పోయింది గత నాలుగు దశాబ్దాలుగా పైబడి బద్వేల్ మీదుగా రైలు మార్గం వస్తుందని ప్రజలు ఎంతో ఆశపడ్డారు ప్రజలకు ఎదురుచూపులే తప్ప వారి ఆశ ఇప్పటికీ నెరవేరలేదు రైలు మార్గం అవుతుందని పెట్టుకున్న ప్రజల నమ్మకం క్రమేపి సన్నగిల్లుతుంది గతంలో యూపీఏ ప్రభుత్వం ఉన్నప్పుడు భాకరాపేట - గిద్దలూరు వరకు బద్వేలు మీదుగా రైల్వే మార్గం ప్రతిపాదనలు చేశారు ఆ ప్రతిపాదన కేవలం ప్రకటనలకే పరిమితం అయింది దీంతో రైల్వే లైన్ పరిస్థితి ఇప్పటికీ  ఎటు తేలడం లేదు బిజెపి పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చి దాదాపు పది సంవత్సరాలు అవుతుంది ఈ పది సంవత్సరాల కాలంలో బద్వేలుకు రైలు మార్గం ప్రస్తావన ఇప్పటికీ తీసుకురాలేదు రైలు మార్గం కోసం సర్వేలైతే గతంలో చేశారుగాని ఆ తర్వాత ఆ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి ఈ రైలు మార్గం వెళ్లే ప్రాంతాలవారు కొత్త రైల్వే మార్గం ఎప్పుడు వస్తుందో అని ఎదురు చూస్తున్నారు తమ ప్రాంతం మీదుగా రైలు వస్తే రాకపోకలు ఆర్థిక వ్యాపార రంగాల పరంగా అభివృద్ధి జరుగుతుందని భావిస్తున్న వారి ఆశలు అడియాశలు అయ్యాయి గతంలో కేంద్రంలో అధికారంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం ఉన్న రోజులు రైల్వే బడ్జెట్లో కేవలం లక్షల రూపాయలు మాత్రమే ఈ మార్గానికి సంబంధించి నిధులు కేటాయిస్తూ వచ్చారు ప్రవేట్ సంస్థలకు సర్వే పనులు అప్పగించి కొంతవరకు సర్వే చేయించినట్లు గతంలో రైల్వే వర్గాలు ప్రకటించాయి భాకరాపేట - గిద్దలూరు రైల్వే మార్గం ఏర్పాటయితే బద్వేలు రెవెన్యూ డివిజన్ పరిధిలోని బద్వేలు నియోజకవర్గం పరిధిలో ఉన్న అన్ని మండలాల గుండా వెళుతుంది దీనివల్ల భాకరాపేట సిద్ధవటం అట్లూరు మీదుగా బద్వేలు బి.కోడూరు పోరుమామిళ్ల కాశినాయన మండలాలను తాకుతూ కలసపాడు మండలం నుంచి ప్రకాశం జిల్లా గిద్దలూరు వరకు రైల్వే లైన్ వెళుతుందని ప్రజలు ఆశలు పెట్టుకున్నారు చీని కాయలను చెన్నై తో పాటు బెంగళూరు ముంబై నాగపూర్ తదితర నగరాలకు రవాణా అనువుగా ఉంటుందని రైతులు ఇప్పటికీ అంటున్నారు అయితే ఈ రైల్వే లైను వస్తే బద్వేలు నియోజకవర్గంలోని ముఖ్యంగా అట్లూరు మండలంలో చీని తోటలు అధికంగా ఉన్నాయి ఇక్కడ రైతులు రైల్వే మార్గంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ప్రయోజనం మాత్రం లేకుండా పోయింది గతంలో ఈ లైన్ ఏర్పాటు చేసేందుకు యూపీఏ ప్రభుత్వం ఎంతో ఆసక్తి చూపింది ఆ తర్వాత ప్రభుత్వం లేకుండా పోవడం భాకరాపేట-గిద్దలూరు రైల్వే లైన్ కూడా కాలగర్భంలో కలిసిపోయింది అయితే రెండు పర్యాయాలు పాలనలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఇప్పుడు ఈ రైల్వే మార్గం గురించి అసలు పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి

# కమనీయం.. లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవం

## ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సమర్పించిన మాజీ మంత్రి బ్రహ్మయ్య కుమారులు





రాజంపేట ,మేజర్ న్యూస్ రాజంపేట మండల పరిధిలోని భువనగిరి పల్లె శ్రీ లక్ష్మీ నారసింహ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం లక్ష్మీ సమేత లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం వేదపండితులు మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవానికి మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య కుమారులు వీర ప్రదీప్ కుమార్, వీరపవన్ కుమార్ లు సతీ సమేతంగా ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సంప్రదాయబద్ధంగా తలపై పెట్టుకొని మేళ తాళాలతో కళ్యాణ మండపంకు చేరుకొని స్వామివారికి సమర్పించి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఆలయానికి తూర్పు వైపున ఉన్న కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన అందమైన వేదికపై లక్ష్మీ దేవిని నరసింహస్వామి పరిణయమాడిన ఘట్టాన్ని భక్తులతో పాటు తిలకించి పరమానందం పొందారు. తొలుత పెళ్లి కుమారుడు, పెళ్లి కుమార్తెలుగా ముస్తాబైన స్వామి, అమ్మవార్లను ఆలయం నుంచి వేరు వేరు వాహనాలపై మండపం వద్దకు తీసుకొని వచ్చి గరుడ వాహనం పై కొలువు తీర్చి వేద పండితులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య కుమారులు ప్రదీప్, పవన్ కుమారులు తీసుకొచ్చిన పట్టు వస్త్రాలను స్వామికి, అమ్మవారికి అలంకరించి మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ కళ్యాణ క్రతువు నిర్వహించారు. ముహూర్త సమయంలో జీలకర్ర, బెల్లం మిశ్రమాన్ని శిరస్సుపై ఉంచారు. మాంగల్య ధారణ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధ%శీ% గా జరిపించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి భువనగిరి పల్లి గ్రామ ప్రజలతో పాటు రాజంపేట చుట్టుపక్కల ప్రాంతాల నుంచే కాక జిల్లా నలుమూలల  నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి కళ్యాణాన్ని తిలకించి పరవశించారు. దీంతో భువనగిరి పల్లి లక్ష్మీ నారసింహ ఆలయ ప్రాంగణం, కళ్యాణ వేదిక ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. కళ్యాణ అనంతరం భక్తులందరికీ ముత్యాల తలంబ్రాలను పంపిణీ చేశారు. స్వామివారి తలంబ్రాల కోసం భక్తులు పోటీ పడడంతో భక్తుల మధ్య తోపులాట జరిగింది. చివరగా కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న వారందరికీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు. కళ్యాణ మహోత్సవానికి టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాల సుబ్రహ్మణ్యం, జనసేన నేత అతికారి కృష్ణ, భక్తులు భారీ సంఖ్యలో హాజరు కావడంతో భువనగిరిగుట్ట భక్తజనసంద్రంతో కళకళలాడింది.

## డిజిటలైజ్ తాళపత్ర గ్రంథాలు  బ్రౌన్‌కు అప్పగింత



కడప ఎర్రముక్కపల్లె మేజర్ న్యూస్: శ్రీ వేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయములో తాళపత్ర పరిరక్షణ విభాగం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తాళపత్ర గ్రంథాలను  డిజిటైజ్ చేసి వై వి యు సి పి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రానికి శుక్రవారం అప్పగించింది. యోగివేమన విశ్వవిద్యాలయము సి.పి.బ్రౌన్ భాషాపరిశోధనకేంద్రం శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయముతో గతేడాది అక్టోబర్ పదవ తేదీన ఎంఓయు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ సంద ́ర్భంగా వై వి యు ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, కుల సచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య మార్గదర్శకం మేరకు బ్రౌన్ గ్రంథాలయ సంచాలకులు ఆచార్య తప్పెట రాంప్రసాద్ రెడ్డి గ్రంథాలయంలోని తాల పత్రాల డిజిటలైజేషన్ కు173 బండిల్స్‌లో గల 288 తాళపత్ర ́గ్రంథము లను వేద విశ్వవిద్యాలయానికి అందచేశారు. వారు డిజిటలైజేషన్ చేసి సంబంధించిన పెన్ డ్రైవ్ ను ఆచార్య రాణిసదాశివమూర్తి సి పి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ చింతకుంట శివారెడ్డికి అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎం ఓ యు ప్రకారము గ్రంథాలను ఉచితంగా క్లీనింగ్, ఆయిలింగ్, ఇంకింగ్ చేశారని అన్నివివరాలతో  డిజిటైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారని తెలిపారు.జ్ఞానరక్షణ యజ్ఞమును నిర్వహించినశ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయానికి  బ్రౌన్ గ్రంథాలయం తరఫున కృతజ్ఞతలు తెలిపారు

# ఓట్ల లెక్కింపు ప్రక్రియపై అభ్యర్థులు, ఏజెంట్లకు అవగాహన

- కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి
- 144 సెక్షన్,30 పోలీస్ యాక్ట్ అమలు
- ఆర్.ఓ సి.హరి ప్రసాద్, డీఎస్పి ప్రసాద్ రెడ్డి వెల్లడి




మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి సబ్ కలెక్టర్ వారి కాలయం నందు రెవెన్యూ డివిజినల్ అధికారి  మదనపల్లె అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి సి.హరి ప్రసాద్ డిఎస్పి ప్రసాద్ రెడ్డిల ఆధ్వర్యంలో నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల నందు పోటీ చేసిన అభ్యర్థులకు మరియు ఎన్నికల ఏజెంట్లకు జూన్ నెల 4వ తేదీన జరగబోయే ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు అభ్యర్థుల కర్తవ్యం గురించి మరియు శాంతిభద్రతల విషయంపై  సమావేశం ఏర్పాటు చేసి ఎటువంటి ఆటంకాలు జరగకుండా చూసుకోవాలని అందరికి తగిన సూచనలు మరియు సలహాలిచ్చారు.కౌంటింగ్ రోజు ఉదయం 5 గంటలకు చేరుకోవాలన్నారు. వారి సమక్షంలోనే స్ట్రాంగ్ రూమ్ తెరవడం జరుగుతుందని,అలాగే ఈవిఎంలు కౌంటింగ్ ప్రదేశానికి చేర్చడం జరుగుతుందన్నారు. ఇందు కోసం ఎన్నికల నిబంధనలు మేరకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. కౌంటింగ్ ప్రదేశం లో ఎవ్వరికి సెల్ ఫోన్ అనుమతి లేదన్నారు. అభ్యర్థులు,కౌంటింగ్ ఎజెంట్లకు ఐడి కార్డు కలిగి ఉంటేనే లోనికి అనుమతి ఉంటుందన్నారు. కౌంటింగ్ సమయంలో ఎజెంట్లు కు రిలీవరుకు అనుమతి లేదన్నారు. మదనపల్లి నియోజకవర్గంలో 3409తో పాటు అదనంగా 3వ తేది సాయంత్రం కల్లా ఆర్మీ, న్యావీ, సిఆర్పిఎఫ్,ఎయిర్ ఫోర్స్‌లో వున్న ఉద్యోగులు (సర్వీస్ ఓటర్లు) పోస్టల్ బ్యాలెట్ ఓట్లు అందుతాయన్నారు. కౌంటింగులో 14 మరియు 3 టేబుల్స్ ఉంటాయిన్నారు.ఏ టేబుల్ కౌంటింగ్ ఏజెంట్ ఆ టేబుల్ కు మాత్రమే పరిమితం కావాలని,వేరే చోటికి వెళ్ళరాదని స్పష్టం చేశారు. ఎన్నికల ఫలితాలు వెలువడే సమ యంలో ఎక్కడ టపాకాయలు కాల్చరాదని, అమ్మకాలు చేయకూడదని చెప్పారు. నిబంధనలు ఉల్లంగించే వారిపై కేసులు పెట్టాలని ఆదేశించారు. డిఎస్పి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కౌంటింగ్ సమయంలో లోనికి వెళ్ళే వారికి మూడు దశల్లో పరిశీలించిన తర్వాత అనుమతి ఉంటుందన్నారు. మొబైల్ అనుమతి లేదని, ఎజెంట్లు ఐడి తప్పనిసరిగా ఉంచుకోవాలని స్పష్టం చేశారు. కౌంటింగ్ పూర్తి కాగానే ర్యాలీలకు అనుమతి లేదన్నారు. నియోజకవర్గంలో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని తెలిపారు. చిన్న ఇబ్బంది కలిగించిన కఠినంగా చర్యలకు ఆదేశాలు ఉంటాయని సూచించారు. మదనపల్లి, తంబళ్లపల్లి నియోజకవర్గాల్లో ప్రశాంతంగా పోలింగ్ ముగిసిందని, అలాగే కౌంటింగ్‌కు సహకరించాలని కోరారు.ఫలితాలు వెళ్ళడైనా ఎవ్వరు రోడ్లపైకి రావద్దన్నారు.

# వాసవీ, వనిత క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ



మదనపల్లె,మేజర్ న్యూస్ : వాసవి క్లబ్, వాసవి వనితా క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో భక్తులు,ప్రజలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వ హించారు. పట్టణంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్స వాలను పురస్కరించుకుని శుక్రవారం స్వామివారి దర్శనార్థం విచ్చేసిన భక్తులు అందరికి దాహం తీర్చడం కోసం చల్లని మజ్జిగను పంపిణి చేయడం జరిగింది. వాసవి క్లబ్ అధ్యక్షులు ఏ.శ్రీనాధ్ వాసవి వనితా క్లబ్ అధ్యక్షురాలు ఏ.జ్యోతి మాట్లా డుతూ శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని భక్తులు ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో క్లబ్స్ అధ్యక్షులు ఏ.శ్రీనాథ్, ఏ.జ్యోతి, వాసవి క్లబ్ కార్యదర్శి అమరనాథ్,కోశాధికారి ఆర్.లక్ష్మి దీపక్,జిల్లా అధ్యక్షులు కె.ప్రభాకర్ శెట్టి,గవర్నర్ ఎం.నగేష్,జోన్ చైర్మన్ నరేంద్ర,ఐఈసి ఆఫీసర్లు కె.ఎస్.కృష్ణ మూర్తి, వి.వెంకటేష్ బాబు,వాసవి వనితా క్లబ్ కార్యదర్శి బి.జయశ్రీ, కోశాధికారి జి.భాను రేఖ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రగతి పథంలో నరవకాటి పల్లె పంచాయతీ

## సర్పంచ్ సుబ్బ నరసమ్మ సహకారంతో అభివృద్ధి గ్రామాల్లో త్రాగు నీరు, మౌలిక సదుపాయాలు

కడప రూరల్, మేజర్‌న్యూస్: ఒంటిమిట్ట మండల పరిధిలోని నరవకాటి పల్లె గ్రామ పంచాయతీ అభివృద్ధి పథంలో పయనిస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకు రాలు,ఆ గ్రామ 8వ వార్డు సభ్యురాలు సి. రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు తమ గ్రామ సర్పంచ్ సుబ్బ నరసమ్మ సహకారంతో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని తెలిపారు ప్రధానంగా త్రాగు నీరు, డ్రైనేజీ కాలువలు, నీటి కులాయిలు లాంటి అనేక మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఇందులో భాగంగా రోడ్లు, విద్యుత్, వీధి లైట్లు లాంటి సదుపాయాలు చేశామని చెప్పారు ముఖ్యంగా జగనన్న కాల నీలు ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు,ఇళ్ళ స్థలాలను పార్టీ నియోజకవర్గ నాయ కులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పేద ప్రజలకు ఇప్పించడం జరిగిందన్నారు ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని చెప్పారు తాను మొదట కాంగ్రెస్ పార్టీలో పనిచేశానని, ఆతర్వాత బిఎస్పీ, సిపిఎం పార్టీల్లో పనిచేసి ప్రజాసేవకు శ్రీకారం చుట్టడం జరిగిందని చెప్పారు. ప్రస్తుతం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళులా చూస్తూ ఏపి సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న సంకల్పాన్ని ఆదర్శంగా తీసుకుని తాము అంకిత భావంతో ప్రజా సేవ చేస్తున్నామని చెప్పారు. వృద్ధులు, ఒంటరి మహిళలు, పింఛన్లు మంజూరు చేయించామని అన్నారు ప్రతి సంవత్సరం గ్రామంలో జరిగే వినాయక చవితి, శ్రీరామ నవమి, మహాశివరాత్రి లాంటి పండుగలు వస్తే ఆర్థిక సహాయంతో పాటు మజ్జిగ, చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతోందని చెప్పారు భవిష్యత్తు లో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.

# ఖరీఫ్ సీజన్‌కు సమాయత్తం గురించి క్షేత్ర స్థాయి సిబ్బందితో సమావేశం

## సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలి వ్యవసాయ అధికారి



ముద్దనూరు మేజర్‌న్యూస్: మండలంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఖరీఫ్ సీజన్‌కు సమాయత్తం గురించి క్షేత్ర స్థాయి సిబ్బందితో సమావేశాన్ని స్థానిక ఏడీఏ వెంకట సుబ్బయ్య అధ్యక్షతన మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడి ఏ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతులను అన్ని విధాలా సమాయత్తం చేయాలని కోరారు.అలాగే ప్రతి రైతుతో మాట్లాడి ఏయే విత్తనాలు ఎంత పరిమాణంలో కావాలి. అలాగే ఎన్ని క్వింటాల్ కావాలి అని సమావేశాలు నిర్వహించి తెలుసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఆర్బికే సిబ్బంది క్షేత్ర స్థాయి లో సమావేశాలు నిర్వహించి రైతులతో మాట్లాడి ఖరీఫ్ సీజను లో సాగుచేసే పంటల వివరాలు గురించి అడిగి తెలుసుకోవాలని కోరారు.అలాగే పంట సాగు చేసే సమయంలో విత్తన శుద్ధి ప్రాముఖ్యత తెలిపి ప్రతి రైతు విత్తన శుద్ధి పాటించేలా అవగాహన కల్పించాలని కోరారు.ఖరీఫ్ లో సాగుచేసే కంది,పత్తి,జొన్న,కొర్ర,మినుము,వేరుశనగ, మొదలగు పంటల గురించి అవగాహన కల్పించాలని తెలిపారు.రైతులకు అన్ని విధాలా వారికి అందుబాటులో ఉండి పని చేయాలని కోరారు.నిరంతరము వారికి సేవ చేస్తూ పని చేయాలని సిబ్బందికి సూచించారు.క్షేత్ర స్థాయిలో రైతులతో మమేకమై పని చేయాలని కోరారు. అంతర పంటల ప్రాముఖ్యత గురించి తెలియచేయాలని కోరారు. అలాగే ప్రత్తి పంట సాగుచేసే రైతులకు గట్ల వెంబడి రెండు వరుసలు నాన్ బిటి పత్తి విత్తనాలు నాటుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.నాన్ బిటి నాటడం వలన కలిగే ప్రయోజనాలు రైతులకు వివరించాలని కోరారు. లోతు దుక్కుల ఆవశ్యకత గురించి రైతులకు తెలియచేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో గణాంక అధికారి నవ తేజ మరియు ఆయా గ్రామాల ఆర్బికే సిబ్బంది పాల్గొన్నారు.

# 2024-25 విద్యా సంవత్సరం నుండి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఇంటర్మీడియట్ ప్రారంభం



సుండుపల్లె, మేజర్‌న్యూస్: ప్రధానోపాధ్యాయులు జయన్న గారి ఆధ్వర్యంలో సుండుపల్లె టౌన్‌లోని విద్యార్థినీ విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు అవగాహన కల్పించే నిమిత్తం సుండుపల్లి టౌన్‌లోని విద్యార్థుల ఇళ్లకు స్వయంగా వెళ్లి మన పాఠశాలలో ప్రారంభించపోయే కళాశాల గురించి వివరించి అడ్మిషన్ ప్రక్రియ కూడా ప్రారంభించారు, తల్లిదండ్రులు ఈ విషయంపై ప్రతిస్పందిస్తూ ఇంటర్మీడియట్ ప్రారంభించడం చాలా సంతోషదాయకమని మా పిల్లలను కచ్చితంగా ఇదే కళాశాలలో చేర్పిస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయన్న గారితో పాటు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు హరికుమార్, విజయ్ కుమార్, వెంకటరమణ, రవీంద్రనాథ్‌రాజు, వీరనాగయ్య, రామ్మోహన్, రాధా రాణి, హేమంత్ పాల్గొన్నారు.

# కల్పవృక్ష వాహనంపై వెంకటేశ్వర స్వామి ఊరేగింపు



జమ్మలమడుగు మేజర్‌న్యూస్: జమ్మలమడుగు పట్టణంలోని శ్రీ నారాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం వెంకటేశ్వర స్వామి కల్పవృక్ష వాహనంపై పట్టణంలోని పుర వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారికి దారి పొడవునా భక్తులచే ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు. స్వామివారి ఊరేగింపు ముందు మహిళలు, చిన్నారులు ప్రత్యేక దుస్తులు ధరించి కోలాటం చేస్తూ వెంకటేశ్వర స్వామి కీర్తనలు ఆలపిస్తూ ఎంతో భక్తి శ్రద్ధలతో స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు వెంట టీటీడీ నారాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సందులో సడేమియా

మొదటిపేజీ తరువాయి



పార్టీకి సహకరించిన చోటామోటా నాయకులకు బడా నాయకులు ఎలాగైనా సహాయం చేయాలని ఉద్దేశంతో బాగానే మద్దతు ఇచ్చేందుకు ఆరాటపడుతున్నారు. గత కొన్ని నెలల క్రితం పుల్లంపేట మండలంలో భూ పంపిణీ కార్యక్రమం నిర్వహించేందుకు అన్ని సిద్ధం చేసినా, అనివార్య కారణాల వలన ఆ కార్యక్రమం మూలన పడింది. అయితే రెవెన్యూ అధికారులు తయారు చేసిన జాబితానే తమ పట్టాగా నిర్ణయించుకుని కొందరు ప్రభుత్వ భూములపై దండయాత్ర చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మరి ఎన్నికల కోడ్ లో అధికారుల కళ్ళు కప్పి ప్రభుత్వ భూములపై తమ పేరు రాసుకునేందుకు తహతహలాడుతున్న కబ్జారాయుల్ల ఆగడాలకు మరి అధికారులు అడ్డుకట్ట వేయాలని, గ్రామస్థాయిలో ఉండే రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేసి ప్రభుత్వ భూములపై ఒక కన్ను వేయాలని, ఎక్కడైనా ఆక్రమణలు జరుగుతుంటే అడ్డుకునేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుచున్నారు. మరి ఫలితాలలో ఎన్ని ప్రభుత్వ భూములు స్వాహా అవుతాయో ఆ పైవాడికే తెలియాలి. మొత్తానికి కబ్జాలకు సహకరిస్తున్న వారి ఆరాటం, బోర్లు వేసుకుంటున్న వారి పోరాటం వృథా అయితే మాత్రం పెట్టిన ఖర్చు బూడిదలో పోసిన పన్నీరే.

# అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

## పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న




కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రధాన పరిపాలన భవనం ఇతర భవనాలు డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనాన్స్ విశ్వవిద్యాలయంకు ఇవ్వడం సరైన నిర్ణయం కాదని తక్షణమే వెనక్కు తీసుకోవాలని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ యూనియన్ రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ రాష్ట్రంలోనే ఉన్నత ప్రమాణాలతో యోగివేమన విద్యాలయంకు పేరుందని,పరిశోధనల్లో, విద్యాబోధనల్లో అత్యున్నత స్థాయి పేరుంది. మరే ఇతర విశ్వవిద్యాలయాల్లో లేని విధంగా వివిధ రంగాల్లో నిష్ణాతులైన అధ్యాపక బృందం వైవియులో వుంది. వారి పరిశోధనలతో మంచి పేరు వర్సిటీకి వచ్చింది. ఇక్కడ పరిశోధనలు చేసిన విద్యార్థులు అనేక దేశాల్లో పరిశోధకాలుగా ఉన్నత స్థాయిలో వున్నారన్నారు.అదే విధంగా వైవియకు అనుబంధంగా డిగ్రీ, పీజీ, లా, ఫిజికల్ ఎడ్యుకేషన్, బి.ఎడ్ కళాశాలలతో పాటు దూర విద్యతో వర్సిటీ ఉన్నత స్థాయిలో అభివృద్ధి చెందుతుంది. ఈ తరుణంలో డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనాన్స్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ అయిన ఈ సి సురేంద్రనాథ్ రెడ్డి తన మనుగడ కోసం వైవియును దెబ్బతీయాలని చూస్తున్నాడు. ఇది ఏమాత్రం విద్యార్థి లోకం సహించదన్నారు. వర్సిటీకి కేంద్రం అయినా పరిపాలన భవనాన్ని ఇతర ప్రధాన భవనాలను ఆర్చిటెక్చర్ యూనివర్సిటీకి ఇచ్చే నిర్ణయాన్ని వైవియు అధికారులు వెనక్కు తీసుకోవాలన్నారు. వాస్తవానికి వైవియు అధికారులు కూడా ఈసితో ములకత్ అయ్యారన్నారు. అందువలనే వైవియు అధికారులు ప్రభుత్వం నుండి ప్రత్తిపాదనలు వచ్చాయాని డొంకతిరుగుడు మాటలు మాట్లాడుతున్నారన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనాన్స్ విశ్వవిద్యాలయంకు తరగతుల నిర్వహణకు గురుకులం బిల్డింగులు ఇవ్వాలని పిడిఎస్‌యు డిమాండ్ చేస్తుందన్నారు.వైవియు అభివృద్ధిని దెబ్బ తీయాలానే ఏ నిర్ణయాన్ని విద్యార్థి లోకం సహించదని, ఖచ్చితంగా ప్రతిఘటిస్తుందని ఈ.సి కుటిల రాజకీయాలు వైవియు మీద రుద్దాలని చూస్తే సహించమన్నారు ఈ సమావేశంలో పిడియస్‌యు జిల్లా కార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్, నగర కార్యదర్శి గణేష్, నగర నాయకుడు మనోజ్ పాల్గొన్నారు.

# చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

## సిఐ చాంద్ బాషా



వేంపల్లె మేజర్‌న్యూస్: ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వేంపల్లె సీఐ చాంద్ బాషా హెచ్చరించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌసల్, పులివెందుల డిఎస్పీ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో ఎస్సై ప్రవీణ్ కుమార్, సిబ్బందితో కలిసి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. కాలనీలో ప్రతి ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలపై ఆరాతీసారు. అలాగే వాహనాలు తనిఖీ చేశారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజల బద్రతే పోలీసుల లక్ష్యమన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# ఏపీపీఎస్సీ పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలి

మొదటిపేజీ తరువాయి

చేయాలని అధికారులను ఆదేశించారు. లైజెన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరువైజర్లు, పోలీసు యంత్రాంగం సమన్వయంతో పనిచేసి పరీక్షలను సజావుగా, ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా జరిగేలా చూడాలని సూచించారు. పోలీసు శాఖ ప్రతి సెంటర్లో బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అభ్యర్థులు, వారి వెంట వచ్చే వారికి ఎలాంటి కొరత లేకుండా ఆయా పరీక్ష కేంద్రాల యాజమాన్యాలు అన్ని వసతులను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. జిల్లాలోని కడప, ప్రొద్దుటూరు పట్టణాల పరిధిలో మొత్తం 7 పరీక్షా కేంద్రాలను ఎంపిక చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రాల వివరాలు ఈ విధంగా ఉన్నాయన్నారు

### కడప నగర పరిధిలో 3 కేంద్రాలు

ఇందులో శ్రీనివాస ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఉక్కాయపల్లె, చెన్నై- హైదరాబాద్ బైపాస్ రోడ్, కడప.అన్నమాచార్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, ఆర్టీవో ఆఫీస్ వద్ద, ఊటుకూరు, కడప కెఓఆర్ఎం కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, తాడిగొట్ల, సికె దిన్నె, కడప.కె.ఎస్.ఆర్.ఎం. కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, తాడిగొట్ల, సికె దిన్నె, కడప.కె.ఎల్.ఎం. కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఉమెన్), తాడిగొట్ల, సికె దిన్నె, కడప సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు

### ప్రొద్దుటూరులో- రెండు కేంద్రాలు

ప్రొద్దుటూరుకు సంబంధించి సాయి రాజేశ్వరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, తాళ్ళమాపురం రోడ్, లింగాపురం, ప్రొద్దుటూరు.చైతన్య భారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, పల్లవోలు, చాపాడు మండలం కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్, ఏపీపీఎస్సీ పరీక్షల విధులు కేటాయించిన 7 మంది లైజెన్ ఆఫీసర్లు, 7 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, అసిస్టెంట్ సెక్రటరీ, సెక్షన్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసుర్లు, లైన్ అప్ డిపార్టుమెంట్లు(లేబర్, పోలీస్, మెడికల్, ఎపియస్ ఆర్టిసి, ఎపియస్ పిడిసియల్) శాఖల సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికుల కోసం ఉద్యమాలు

## వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత సహాయ కార్యదర్శి విక్రమ్ సింగ్




బి.కొత్తకోట, మేజర్‌న్యూస్: వ్యవసాయ కార్మికుల జీవితాల్లో గణనీయమైన అభివృద్ధి జరగాలంటే భూ సంస్కరణలు అమలు జరగడమే మార్గమని అందుకోసం వ్యవసాయ కార్మిక సంఘం దేశవ్యాప్త ఉద్యమాలు చేపడుతుందని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి విక్రమ్ సింగ్ అన్నారు. ప్రముఖ పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్ లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలు శనివారం ముగిసాయి. ఈ సమావేశంలో విక్రమ్ సింగ్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల సమస్యల పరిస్కారం కోసం దేశవ్యాప్త ఉద్యమాలు బలోపేతం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాల వలన వ్యవసాయ రంగం కుదేలు అవుతున్నదని వివరించారు. దేశవ్యాప్తంగా బీజేపీ విదానాలకు, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమాలు పెద్దఎత్తున పెరుగుతున్నాయని ఇందుకు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం విశేషమైన కృషి చేసిందని వివరించారు. వ్యవసాయ ఉద్యమాలు మరింత బలోపేతం కావాలనే లక్ష్యంతో దేశరాజధాని ఢిల్లీ లో నూతన కార్యాలయ భవన నిర్మాణం చేపట్టామని, ఈ భవన నిర్మాణానికి వ్యవసాయ కార్మికులు నిధులు అందించి సహకరించాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధి పని ప్రదేశాల్లో పర్యటనలు చేసి సమస్యలు గుర్తించి వాటి పరిస్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, రవి, నారాయణ, పుల్లయ్య, అన్వేష్, ఓబులరాజు, పెద్దన్న, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# వేరుశనగ ప్రాసెసింగ్ యూనిట్ తనిఖీ



ములకలచెరువు, మేజర్‌న్యూస్: ములకలచెరువు మండలంలోని వేరుశనగ ప్రాసెసింగ్ యూనిట్ మరియు సెల్లింగ్ ను శుక్రవారం జిల్లా అగ్రికల్చర్ అధికారి చంద్ర నాయక్ తనిఖీ చేశారు. అనంతరం ఎఫ్‌పిఓ రిజిస్టర్ల నిర్వహణకు సూచనలు జారీ చేశారు. పిటీఎం ములకలచెరువు, బి.కొత్తకోట మండల ఆర్‌బికే సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం 28లోగా వేరుశనగ విత్తన కాయల కోసం పేర్లు నమోదు చేసుకోవాలని ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సబ్సిడీ వేరుశనగ విత్తనాల కాయలు కావలసిన రైతులు ఈనెల 28 లోగా రైతు భరోసా కేంద్రాలలో పేర్లు నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిని లీలా కుమారి తెలిపారు. విలేకరుల సమావేశంలో ఏవో మాట్లాడుతూ అరెకరా పొలం ఉన్న రైతుకు 1 బస్తా, ఎకరా లోపు పొలం ఉన్న రైతుకు 2 బస్తాలు, రెండెకరాల పై భూమున్న రైతులకు 3 బస్తాలు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. కదిరి రకం వేరుశనగ కాయల 30 కిలోల బస్తాకు రూ.1.710, లేపాక్షి రకంకు రూ.1.566 లు చెల్లించాలన్నారు. రైతు భరోసా కేంద్రాల వద్ద పేర్లు నమోదు చేసుకున్న రైతులకు 29వ తేదీ నుండి వేరుశనగ విత్తన కాయల బస్తాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఏవో లీలకుమారి సిబ్బంది ఉన్నారు.

# జిల్లా విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ



లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి లక్కిరెడ్డిపల్లి మండల విద్యా కానుక స్టాక్ పాయింట్లు ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన జూన్ 12 పాఠశాలలో ప్రారంభం తర్వాత విద్య కానుక కిట్లను పంపిణీకి సిద్ధంగా ఉంచాలని తరగతుల వారీగా సబ్జెక్టు వారీగా విభజించి కిట్లను సిద్ధం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి చక్రానాయక్ మండల విద్యాశాఖ అధికారి 2 వెంకటసుబ్బయ్యలకు సూచించారు అనంతరం ఎమ్మార్సీ కార్యాలయానికి వెళ్లి రికార్డులు పరిశీలించారు. విధుల యందు అలసత్వం వహిస్తే సహించేది లేదని అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు నాడు నేడు పనులపై సమీక్ష నిర్వహించారు నాడు నేడు పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు అనంతరం సప్లిమెంటరీ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 1 చక్రే నాయక్ మండల విద్యాశాఖ అధికారి 2 వెంకటసుబ్బయ్య, మండల విద్యాశాఖ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో త్రాగునీటి సమస్యను పరిష్కరించండి

## ఎంపీపీ నిర్మల నారాయణ




కలసపాడు. మేజర్ న్యూస్: కలసపాడు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఎంపీపీ నిర్మల నారాయణ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో త్రాగునీరు పారిశుధ్యం తదితర వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలియజేశారు. ఎన్నికల కోడ్ ఉన్నందున పెద్దపెద్ద అభివృద్ధి కార్యక్రమాలు ఏమి చేపట్టలేము అని తెలిపారు. మొదట అన్ని శాఖల అధికారులు వారి వారి నివేదికలను చదివి వినిపించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కోటేశ్వరరావు, తాహసిల్దార్ కృష్ణ కుమార్, ఆర్డబ్ల్యూ ఏఈ అల్లా బకాస్, హౌసింగ్ ఏఈ బాలిరెడ్డి, ఎంఈఓ మస్తాన్, ఈవోపీఆర్డి మురారి, అన్ని శాఖల అధికారులు. ఎంపీటీసీలు. సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# డేంజర్ జోన్‌లో మరో ప్రాణం బలి

### అప్పలరాజుపేట వద్ద బైక్ ని ఢీకొన్న లారీ
### అక్కడకి అక్కడే మృతి చెందిన ఒకరు, మరొకరికి తీవ్ర గాయాలు,,,
### ఒకే ప్రాంతంలో తరచుగా ప్రమాదాలు
### ఎటువంటి చర్యలు తీసుకొని అధికారులు



పుల్లంపేట, మేజర్‌న్యూస్: కడప చెన్నై జాతీయ రహదారి లోని పుల్లంపేట మండలం అప్పయ్య రాజుపేట పెట్రోల్ బంక్ వద్ద గల డేంజర్ జోన్ పాయింట్ వద్ద శుక్రవారం మరో ప్రాణం పోయింది. తరచుగా ఒకే ప్రాంతంలో ప్రమాదాలు జరుగుతూ అనేక ప్రాణాలు గాలిలో కలుస్తున్న ఇక్కడ ఎటువంటి చర్యలు తీసుకునేందుకు అధికారులు మాత్రం సిద్ధంగా లేరు. హైవేపై పెట్రోల్ బంకు ఉండడం, పెట్రోల్ పట్టించుకుని బయటకు వచ్చేవారు, హైవేలో వెళ్తున్న వాహనాలు గమనించకపోవడం, అలాగే ఇటువైపు అప్పయ్యరాజుపేటకు వెళ్లే రహదారి ఉండడం, ప్రస్తుతం రైల్వే అండర్ బ్రిడ్జి పనులు కొనసాగుతుండడంతో వాహనదారులు ఈ ప్రాంతంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేస్తున్నారు. శుక్రవారం నాడు ద్విచక్ర వాహనాలు లారీ ఢీకొనడంతో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న పసుపులేటి సుబ్బ నరసయ్య అక్కడికక్కడే మృతి చెందారు. మరొక వ్యక్తి తీవ్ర గాయాల పాలవడంతో రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ప్రాంతంలో తరచుగా ప్రమాదాలు జరుగుతూ ఎంతోమంది కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయి. పుల్లంపేట మండలంలో ప్రమాదం జరిగింది అని ఎవరికైనా చెబితే ఎక్కడ అప్పయ్యరాజుపేట పెట్రోల్ బంకు వద్దా అని ఎదుట వారే ప్రమాదం జరిగే స్థలాన్ని చెప్పడం చూస్తుంటే ఈ ప్రాంతం మృత్యువుకు కేరాఫ్ అడ్రస్ గా మారిందనే విషయం అందరికీ సుపరిచితమయ్యింది. మరి ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో ప్రమాదాలు నివారించేందుకు గట్టి చర్యలు చేపడతారో లేక పోయేది వేరే వారి ప్రాణాలు కదా వారే జాగ్రత్త వహిస్తారని మిన్నకుండిపోతారో వేచి చూడాలి. మొత్తానికి పుల్లంపేట మండల పరిధిలో జాతీయ రహదారిపై మరో ప్రాణం పోవడం బాధాకరం.

# అత్యంత వైభవంగా శ్రీప్రసన్న వెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాలు

### కన్నుల పండుగలా స్వామి వారి రథోత్సవం
### భక్తులకు పెద్దఎత్తున అన్నదానం



మదనపల్లె, మేజర్‌న్యూస్: మదనపల్లి పట్టణంలో ఈ నెల 16వ తేదీన ప్రారంభమైన శ్రీప్రసన్న వెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాలు 27వ తేది వరకు కన్నుల పండుగగా కొనసాగనున్నాయి.ఇందులో భాగంగా శుక్రవారం వైభవంగా స్వామి వారి రథోత్సవం కొనసాగింది.ఈ సందర్భంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని స్థానిక నెహ్రూ బజార్ నందు నాగరాజు, వెంకటా చలపతి,శ్రీరాములు,సూర్య నారాయణలు సంయుక్త ఆధ్వర్యంలో పెద్దఎత్తున భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్, టిడిపి పట్టణ అధ్యక్షులు భవానీ ప్రసాద్ హాజరయ్యారు. ఇందులో భాగంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా భవానీ ప్రసాద్ మాట్లాడుతూ శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవం రోజు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో తనను భాగస్వాములు చేయటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. శ్రీవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండడంతోపాటు సకా లంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడి పంటలతో ప్రజలు ఆనందంగా జీవించాలని, అందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకున్నామన్నారు.

# అంగరంగ వైభవంగా లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం



రాజంపేట, మేజర్ న్యూస్ : రాజంపేట మండలం భువనగిరి పల్లె శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో వైభవంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి కళ్యాణం నిర్వహించారు.మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వామివారికి పసుపులేటి వీర ప్రదీప్ కుమార్, వీర పవన్ కుమార్ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు.ముఖ్య అతిథిగా కళ్యాణ మహోత్సవంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.పెద్ద సంఖ్యలో తరలివచ్చి లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణాన్ని భక్తులు తిలకించారు.భక్తులకు ముత్యాల తలంబ్రాలు, అన్నదాన కార్యక్రమాన్ని నల్ శ్రీ భువనగిరి పల్లి ఆలయ కమిటీ నిర్వహించారు.

# టిడిపి కుటుంబ సభ్యులకు భరోసా

## అండగా ఉంటాం ఆదుకుంటాం
## టిడిపి నేతలను పరామర్శించిన ముక్కా వరలక్ష్మి






రాజంపేట, మేజర్న్యూస్ : టిడిపి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, వారిని తప్పనిసరిగా ఆదుకుంటామని రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి తెలియజేశారు. శుక్రవారం పుల్లంపేట మండలం దలవాయిపల్లి ఎన్నికల ఘర్షణలో మల్లు రాజారెడ్డి, సిద్ధారెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, దస్తగిరి, సిద్దిక్ లను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి రాజంపేట సబ్ జైలు కి తీసుకెళ్లిన విషయం తెలిసి వారిని పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యం తెలియజేసి అండగా ఉంటాం అని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బూత్ లలో ఉన్న ఏజెంట్లను వైసిపి వారు బయట నుండి రౌడీలను తీసుకువచ్చి దాడి చేసి గాయపరిస్తే, టిడిపి వారిని అరెస్టు చేసి రిమాండ్ కి పంపించడం దారుణమని, మరి బయట ప్రాంతాల నుంచి వచ్చి దాడి చేసిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకున్నారని ఆమె అతి త్వరలోనే కూటమి ప్రభుత్వం ఏర్పడనుందని, అటు తర్వాత నిజా నిజాలు నిగ్గు తెలుస్తామని, పార్టీ కోసం కష్టపడి ఇబ్బందులు పడుతున్న ప్రతి టిడిపి కుటుంబానికి అండగా ఉంటామని, ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఎన్నికల కౌంటింగ్కు రాజకీయ నాయకులు సహకరించండి

## ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాఘవేంద్ర




తంబళ్లపల్లె, మేజర్న్యూస్ : తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఈనెల 13న సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగాయని అదే విధంగా జూన్ 4న జరిగే ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ జరిగేలా రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని తంబళ్లపల్లె ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాఘవేంద్ర కోరారు. శుక్రవారం తాహసిల్దార్ కార్యాలయంలో ఆయన సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష జరిపారు. జూన్ 4న అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో తంబళ్లపల్లె సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమవుతుందని రాజకీయ పార్టీల నాయకులు తమ ఏజెంట్లను ఉదయం ఎనిమిది గంటల లోపే హాజరుకావాలని ఆపై ప్రవేశం ఉండదని సూచించారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ తొలుత పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పూర్తయిన తర్వాత సాధారణ ఓట్ల లెక్కింపు నిర్వహిస్తామని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలో నిష్పక్షపాతంగా జరిగే కౌంటింగ్లో రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు, ఏజెంట్లు సమన్వయం పాటించి ఎన్నికల అధికారులకు కౌంటింగ్ సజావుగా జరగడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమీక్ష కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్నికల అధికారి బ్రహ్మయ్య, అధికారులు, ఎన్నికలలో పోటీ చేసిన పలు పార్టీల ఏజెంట్లు పాల్గొన్నారు.

# బెట్టింగ్లతో యువత భవితవ్యం ప్రశ్నార్థకం

## బెట్టింగ్తో చిన్నాభిన్నమవుతున్న జీవితాలు
## బెట్టింగులు దుర్వసనాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
## జమ్మలమడుగు డిఎస్పి డాక్టర్ యశ్వంత్



జమ్మలమడుగు, మేజర్న్యూస్ : క్రికెట్ బెట్టింగులు, రాజకీయాలపై బెట్టింగులు తదితర దుర్ వ్యసనాలకు అలవాటు పడి యువత తమ విలువైన బంగారు భవిష్యత్తును అధోగతిపాలు చేసుకుంటున్నారు.బెట్టింగులు పెట్టి అప్పులపాలై తల్లిదండ్రులకు, భార్య పిల్లలకు క్షోభను మిగిల్చకుండా బెట్టింగ్ భూతానికి దూరంగా ఉండాలని జమ్మలమడుగు డిఎస్పి డాక్టర్ యశ్వంత్ పేర్కొన్నారు. శుక్రవారం డీఎస్పీ డాక్టర్ యశ్వంత్ సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ యువత జీవితాలు పెడదారి పట్టకుండా ఉన్నత శిఖరాలు చేరుకోవాలని దుర్వసనాలకు దూరంగా ఉండి విలువైన జీవితాలను బంగారమయం చేసుకోవాలని సూచించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో బెట్టింగ్ భూతం జడలు విప్పిందని, ఎన్నికలలో గెలుపు ఓటమి సహజమని, ఎవరో గెలుస్తారు మరెవరో ఓడతారంటూ మన సంపాదన, మన ఆస్తులను బెట్టింగ్ పెట్టి జీవితాలను సర్వ నాశనం చేసుకొని కుటుంబాలను రోడ్లపాలు చేసుకోవడం మంచిది కాదని తెలిపారు. అభిమాన పార్టీలకు ఓటు వేసి గెలిపించు కోవడంలో తప్పు లేదని, అంత మాత్రాన మా పార్టీ గెలుస్తుంది. మీ పార్టీ ఓడుతుందని పందేలు వేసి ఆర్థిక కష్టాలను కొనితెచ్చుకుంటే కుటుంబాలు విచ్ఛిన్నమై రోడ్ల పాలవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. బెట్టింగుల కారణంగా ఉన్న ఆస్తులన్నీ పోగొట్టుకొని, అప్పులపాలై ఒక్కోసారి ఆ కుటుంబ పెద్ద లేదా కుటుంబం ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయని, అటువంటి సంఘటనలను గుర్తుపెట్టుకుని బెట్టింగ్ భూతానికి దూరంగా ఉండాలని యువతను సూచించారు. తమ అభిమాన పార్టీ గెలుపు కోసం ఆసక్తిగా ఎదురు చూడటంలో తప్పు లేదని, బెట్టింగ్లు పెట్టి బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన హితువు పలికారు. ఈ బెట్టింగ్ లపై పోలీస్ శాఖ వారు కూడా ప్రత్యేకమైన నిఘా ఉంచి, బెట్టింగులకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# విద్యుత్ కాంతులతో వెల్లాల క్షేత్రం

## గజవాహనంపై దర్శనం ఇచ్చిన చెన్నకేశవ స్వామి





రాజుపాళెం, మేజర్న్యూస్: శ్రీ చెన్నకేశవ సంజీవ రాయస్వామి బ్రహ్మోత్సవాలలో వెల్లాల పుణ్యక్షేత్రం రంగు రంగుల విద్యుత్ కాంతులతో విరాజిల్లుతోంది. ఈ ప్రాంతంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రసిద్ధిగాంచాయి. శుక్రవారం ఉదయం స్వామి వారికి ఉదయం పల్లకి సేవ రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి గజ వాహనంపై దర్శనమిచ్చారు. స్వామివారి వాహన సేవల్లో పాల్గొని భక్తులు తరిస్తున్నారు ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలతో పాటు హోమం నిర్వహించారు శనివారం జరిగే రథోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని దేవస్థానం కమిటీ చైర్మన్ బుక్క సముద్రం జగదీశ్వర్ రెడ్డి తెలిపారు భక్తుల రద్దీకి తగినట్లుగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు వసతి సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

# నీటి సంపులో పడి రెండేళ్ల చిన్నారి మృతి

మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : నీటి సంపులో పడి చిన్నారి మృతి చెందినట్లు శుక్రవారం మదనపల్లెలో జరిగిందని పోలీసులు తెలిపారు. ఈశ్వరమ్మ కాలనీకి చెందిన శాదిక్ భాష కుమార్తె ఫాతిమా(02) ఇంటి ముందు ఆడుకుంటూ ప్రమాదవశాత్తు అక్కడే ఉన్న నీటి సంపులో పడి తీవ్ర అస్వస్థతకు గురైంది. కుటుంబీకులు గమనించి బాలికను జిల్లా ఆస్పత్రిక తరలించి వైద్యం అందించే లోపే మృతి చెందింది. చంటి బిడ్డ మృతి చెందడంతో తల్లి దండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

# పురుగుమందు తాగి రైతు ఆత్మహత్య

మదనపల్లె క్రైమ్ మేజర్న్యూస్ : పిటిఎం మండలం రంగసముద్రం గ్రామం, కుర్రవాండ్లపల్లెకు చెందిన రైతు రామ్మూర్తి కుమారుడు ఆర్ కుమార్ (45) స్థానికంగా ఉన్న ఓ వ్యక్తి వద్ద ఐదు లక్షలు చీటీలు వేసాడు. ఆ డబ్బు సకాలంలో చెల్లించలేదని చీటీల వ్యాపారి వేదించడంతో చెల్లించలేక పోతున్నానని మనస్తపం చెందాడు. ఇంట్లో ఉన్న పురుగు మందు తాగి శుక్రవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, కుటుంబీకులు గమనించి బాధితున్ని బికొత్త కోట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. పరిస్థితి ఆందోళన కరంగా ఉందని డాక్టర్ల సలహా మేరకు వెంటనే ఎక్కడి నుంచి మదనపల్లికి తరలించారు. జిల్లా ఆసుపత్రిలో పరీక్షించిన డాక్టర్లు కుమార్ అప్పటికే మృతి చెందాడని చెప్పారు. సమాచారం అందుకున్న పిటిఎం ఎస్ఐ రవీంద్రబాబు ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య రెడ్డమ్మ ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని చెప్పారు. యజమాని మృతితో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.